06ATP08_06ATP08.qxd 08-08-2024 PM 11:05 Page 1



## కళ్యాణదుర్గం డిఎస్పీగా పి.రవిబాబు

- మూడు నాలుగు రోజుల్లో బాధ్యతలు స్వీకరణ



**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం డిఎస్పీగా పి.రవిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ కళ్యాణదుర్గం బదిలీ అయ్యారు. గతంలో కళ్యాణదుర్గం పట్టణ సిఐగా విధులు నిర్వహించారు.

## కాలువల్లో చెత్తా వేయకుండా సహకరించాలి

- టిడిపి నేత వైపి రమేష్



కాలువను శుభ్రం చేయిస్తున్న 19వ వార్డు ఇన్‌చార్జ్

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 19వ వార్డు డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. నిన్నటి రోజు మొత్తం చెత్తంతా తీసి గురువారం మొత్తం క్లీనింగ్ చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చెప్పాడంటే చేపిస్తాడంతే.. అన్న మాట నిజం చేశారు. కళ్యాణదుర్గం టౌన్ ఇన్‌చార్జ్ వైపి రమేష్ 19వ వార్డు తరపున ప్రజలందరూ కృతజ్ఞతలు త ఎలియజేశారు. వైపి రమేష్ ఒకటి విజ్ఞప్తి చేస్తున్నారు. 19వ వార్డు ప్రజలు చెత్త మాత్రం దయచేసి కాలువలో వెయ్యరాదని, వేస్టేజ్ వాటర్ మాత్రమే వేయవలెను పూడి చెత్తను డస్ట్ బిన్ వేసుకొని మున్సిపాలిటీ ట్రాలీ వచ్చిన తర్వాత అందులోవేయవలెనన్నారు. ఇలా చెస్తేనే మన కాలువలు శుభ్రంగా ఉంటాయని పరిసరాలు శుభ్రంగా ఉంటాయన్నారు. మనము ఆరోగ్యంగా ఉంటాము ఇది గుర్తుంచుకోవాల్సిన విషయం మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. అక్కడి నాయకులకు కార్యకర్తలకు అందరికీ వార్డు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిందిగా కోరారు.

## ముగిసిన పాఠశాల కమిటీ ఎన్నికలు



చైర్మన్‌గా ఎన్నికైన అభ్యర్థిని అభినందిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

**శెట్టూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

శెట్టూరు మండల వ్యాప్తంగా పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో ఈ ఎన్నికలు జరిగాయి. ప్రతిచోట తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు పాఠశాల చైర్మన్లుగా వైస్ చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అయినతటువంటి చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నిక అయినటువంటి చైర్మన్లు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ.. తాము తమ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విద్యార్థుల యొక్క అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు. ఈ ఎన్నికలను, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ టిఆర్ఎస్ స్వామి, మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్ దగ్గరుండి తమ మద్దతుదారులను ఏకగ్రీవంగా చేసుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు.

## రాంపురం విద్యా కమిటీ చైర్మన్‌గా హరిజన మల్లన్న

**కంబదూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**



విద్యా కమిటీ చైర్మన్ తదితరులు

కంబదూరు మండలం రాంపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సక్కీబాయ్ ఆధ్వర్యంలో ఎంపిపి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా హరిజన మల్లన్నను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా బోయ లలితమ్మను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన చైర్మన్‌ను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు సజావుగా సాగినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తామని, హరిజన మల్లన్న తె లిపారు. అవకాశమిచ్చిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క కార్య క్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పచ్చా గౌరన్న, బోయ పరమేష్, సోం పల్లి శ్రీనివాసులు, క్రిష్ణప్ప, చిన్న మల్లన్న, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడు ఎం.వి.రమణకి ఘన నివాళి

**శెట్టూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు మాలపాటి వెంకటరమణ (ఎంవివి.రమణ) (82) బుధవారం అనారోగ్యంతో మృతి చ ఎందారు. గతవారం రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. బెలుగుప్ప మండలం వెంకటాద్రి పల్లి గ్రామంలోజన్మించిన కామ్రేడ్ రమణ విద్యార్థి దశలోనే కమ్యునిస్టు భావజాలం పట్ల ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్‌లో చురుకుగా పనిచేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గ ఆన ఆయకత్వం వహించారు. ఆ తర్వాత సిపిఐ అగ్రనాయకులు స్వర్గీయ నీలంరాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తరువాత జిల్లా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తరువాత జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఆయన న మ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన మొక్కవోని ధైర్యంతో అనంతపురం జిల్లాలో పార్టీ ఉన్నతికి ఎంతో కృషి చేశారు. పార్టీలో క్రమశిక్షణ గల నాయకునిగా పార్టీలో గుర్తింపు పొందారు. కామ్రేడ్ ఎం.వి.రమణ మృతిపట్ల సిపిఐ అగ్రనాయకులతోపాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ ండి సంజీవప్ప, నియోజకవర్గం సహాయ కార్యదర్శి వై.గోపాల్, నియోజకవర్గ నాయకులు మహదేవ్, కుందుర్పి మండల పార్టీ కార్యదర్శి శివలింగప్ప, తిరుపాల్, అగులురప్ప, మురలి, బికె.గోపాల సంతాపం తెలిపారు. ఉద్యమ స్ఫూర్తి కలిగిన నేత అని కొనియాడారు. ఆయన మృతి అనంతపురం జిల్లా కమ్యునిస్టు పార్టీకి తీరని లోటు అని అభివర్ణించారు. తన భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధననిమిత్తం ఆసుపత్రికి అప్పగించడం జరుగుతుందని తెలియజేశారు.

## రైతులకు సాగుదారు పట్టాపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



గ్రామసభలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

**కణేకల్లు, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

కణేకల్లు మండలంలోని సాగుదారు రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించి సాగుపట్టాన్ని కల్పించినట్లు వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. కణేకల్లు మండల పరిధిలోని సొల్లాపురం గ్రామం నందు గురువారం సాగుదారుల రైతులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగుదారుల హక్కు చట్టం 2019ను ఏర్పాటు చేసి సొంత భూమిలేని వారు వేరే వారి భూమిని సాగు చేసుకుని వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి వారికి సాగుదారు హక్కు పట్టాను పంపిణీ చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సాగుదారు పట్టా వలన సాగుదారునికి ఈ పత్రము మూడు నుంచి తొమ్మిది నెలలు మధ్యకాలం వరకు వర్తించే విధంగా పట్టాదారునితో మాట్లాడి సాగుదారులకు ప్రోత్సాహం అందించాలని రైతులకు తెలిపారు. పట్టాదారుడు ఒప్పుకుంటే సాగుదారునకు ప్రభుత్వం ద్వారా చేపట్టే పథకాలు ఈ పంట నమోదు చేసి వాతావరణం అనుకూలించక పంట నష్టపోతే వచ్చే పంట నష్టపరిహారం మరియు వాతావరణ బీమా వంటి పథకాలకు కూడా సాగుదారులు అర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, వ్యవసాయ సంచాలకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకమిటి సభ్యులకు సన్మానం



ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న వన్నూరుస్వామి దంపతులు

**డి.హీరేహాళ్, ఆగస్టు 08 ప్రభాతవార్త**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి సభ్యుల విద్యార్థుల తల్లిదండ్రుల నూతన కమిటి సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల కమిటి చైర్మెన్‌గా గంగాధర మరియు వైస్ చైర్మెన్‌గా గౌర మ్మలను విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన సభ్యులను వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గ్రామ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడానికి తమ వంతుగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. మమ్మల్ని ఎన్నుకున్న తల్లిదండ్రులకు, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులకు, ఉపాద్యాయులకు, గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి, గవియప్ప, రవిగౌడ, ప్రకాష్, రాఘవేంద్ర, సురేష్, చందునాయక్, గవిసిద్ద, గోపాల్, హనుమంతు, వండ్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటి చైర్మెన్ ఎన్నిక ఏకగ్రీవం



నూతనంగా ఎన్నికైన సభ్యులు...

**కణేకల్లు, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

కణేకల్లు మండల వ్యాప్తంగా గురువారం స్కూల్ కమిటి చైర్మెన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. కణేకల్లు మండల గేనిగేర గ్రామం జడ్‌పిహెచ్‌ఎస్ నందు జి.గోవిందరెడ్డి ఛైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఎర్రగుంట జడ్‌పిహెచ్‌ఎస్ గాయత్రి, బ్రహ్మసముద్రం జడ్పిహెచ్‌ఎస్ రామప్ప, గరుడచేడు జడ్పిహెచ్‌ఎస్ జె.చంద్రారెడ్డి, హనకనహాల్ జడ్పిహెచ్‌ఎస్ ఎస్.లక్ష్మి, మాల్యం జడ్పిహెచ్‌ఎస్ రమణ, పూలచెర్ల జడ్పిహెచ్‌ఎస్ రవి, కణేకల్లు రామనగర్ జెడ్పిహెచ్‌ఎస్ సునీత, కణేకల్లు కేజీబివి జయమ్మ, కణేకల్లు జడ్పిహెచ్‌ఎస్ ఉర్దూ గౌసియాబేగం, కణేకల్లు ఏపిఎంఎస్ ఖదీర్‌బాష, వీరందరినీ స్కూల్ ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల్యం గ్రామంలలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటి ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ ఎన్నికలు ప్రధానోపాద్యాయులు ఫయాజుద్దీన్ మరియు తెదేపా నాయకులు ప్రభాకర్, మహేష్‌గౌడ, శరభన్నగౌడ్, కృష్ణారెడ్డి, అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కణేకల్లు గర్ల్స్‌హైస్కూల్ కమిటి ఛైర్మెన్‌గా హెచ్.సునీత ఎన్నికైయారు. వీరిని తెదేపా నాయకులు బిటి రమేష్, చందు, బాష, నాగరాజు, అనిల్ కుమార్, జిలాన్‌బాష, సద్దుల శేఖర్ తదితరులు అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటి ఎన్నికలు



విద్యా కమిటిలో గెలుపొందిన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**డి.హీరేహాళ్, ఆగస్టు 08 ప్రభాతవార్త:**

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు జరిగిన విద్యా కమిటి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని 16పంచాయితీల పరిధిలో 50పాఠశాలలకు విద్యా కమిటి ఎన్నికలు జరగగా హెచ్.సిద్దాపురం ఉన్నత పాఠశాల విద్యా కమిటిని వైకాపా మద్దతుదారులు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు మండలం మొత్తంగా ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ముగిశాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యా కమిటి సభ్యులుగా అధికార పార్టీకి చెందిన వారు అధిక సంఖ్యలో కమిటి సభ్యులను కైవసం చేసుకోవడంతో అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా అధికార పార్టీకి చెందిన వారే ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండలంలో 49పాఠశాలల్లో 49మంది పాఠశాల విద్యా కమిటి అధ్యక్షులు మరో 49మంది ఉపాధ్యక్షులు పదవులను కైవసం చేసుకున్నారు. డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎంపికైన అన్ని పాఠశాలల్లోని సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులను తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి, మాజీ వైస్. అంజినప్ప కల్యంలో తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎంపికైన వారిని సన్మానించారు. విద్యా కమిటి ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## గుత్తి మండలంలో 75 విద్యాకమిటీల ఎన్నిక



విద్యాకమిటీ చైర్మర్లను అభినందిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం 75 స్కూల్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఎయిడెడ్ పాఠశాలలు, మోడల్‌స్కూల్, ఉన్నత పాఠశాలతో పాటు 75 పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్, వైస్‌చైర్మన్లతో పాటు కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. కాగా సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమిటీలో ఎక్స్ అఫిషియో సభ్యునిగా కొనసాగుతారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ నారాయణ కమిటీ చైర్మన్లను సత్కరించి అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ కన్వీనర్ కోనంకి కృష్ణ, దిల్కా శీనా, రవితేజ రవి, ఇషాక్, పలువురు మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ నబిరసూల్ బందోబస్తు నిర్వహించారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఒ



అంగన్‌వాడి కేంద్రంలో హాజరుపట్టిక పరిశీలిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మండలంలోని జక్కలచెరువు ఆర్ఎస్‌లో వున్న అంగన్‌వాడి కేంద్రాన్ని గురువారం గుంతకల్లు ఆర్డీఒ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరుపట్టికను పరిశీలించారు. భోజన నాణ్యతను తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఢిల్లీశ్వరి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## చట్టాలపట్ల అవగాహన పెంపొందించుకోవాలి



జిల్లా జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

నేటి సమాజంలో విద్యార్థినిలు చట్టాల పట్ల అవగాహన పరిజ్ఞానం పెంపొందించుకోవాలని స్థానిక 6వ అదనపు జిల్లా జడ్జి హరి సూచించారు. గురువారం స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వసతిగృహాలు, తరగతిగదులు, వంటగది, బాత్‌రూములను పరిశీలించారు. విద్యార్థినిలకు ఏ సమస్య వచ్చినా న్యాయసేవాధికారసంస్థకు ఫిర్యాదు చేయాలని సంబంధిత అధికారులతో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రుద్రాక్షి, సాధిక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కండి



రక్తదానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

నేటి సమాజంలో యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తద్వారా మరొకరికి పునర్జన్మ ఇచ్చిన వారవుతారని వక్తలు పేర్కొన్నారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జనరల్ బోర్డ్ ఆఫ్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ శాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బ ంగా కళాశల డైరెక్టర్ శ్రీవాణితో పాటు వంద మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, అసిస్టెంట్ కమీషనర్ అనిత, మానవతారక్తనిధి కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివికి కొళాయి కొనెక్షన్ మంజూరు చేయాలి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గుంతకల్లు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

పట్టణ శివారు దోనిముక్కల గ్రామం వద్ద వున్న కస్తూరిబా గురుకుల పాఠశాలకు మున్సిపల్ అధికారులు కొళాయి కనెక్షన్ మంజూరు చేయాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్యకు వారు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఈ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ హాస్టల్‌లో తాగడానికి నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఐదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ తరుచూ మరమ్మతుకు గురవుతోందని పేర్కొన్నారు. దీంతో తప్పనిపరిస్థితుల్లో ఆ వాటర్‌ప్లాంట్ నీరు తాగుతుండడంతో విద్యార్థులు కాళ్లనొప్పులు, నడుమునొప్పి, కడుపునొప్పికి గురవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని వారు కోరారు.

## రైలు కిందిపడి రైల్వే కూలి ఆత్మహత్మన

**గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

గుత్తి జిఆర్‌పి పరిధిలో గురువారం రాయలచెరువు రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే కూలి మనోహర్ (23) రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నంద్యాల జిల్లా బేతంచెర్లకు చెందిన ఇతను రైల్వే కూలిగా పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. అయితే అనారోగ్యం కారణంగా ఇతను ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

-తనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని వినతి



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్.కె.కేశవనాయక్, బీజేఎస్ జాతీయ అధ్యక్షుడు ఎస్.కె.మహేష్‌నాయక్

**ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను టీడీపీ సీనియర్ నాయకులు బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ కలిసారు. రాష్ట్ర రాజధానిలోని సచివాలయంలో బీజేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.మహేష్ నాయక్‌తో కలిసి మంత్రిను గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన రాయలసీమ ప్రాంతం నుంచి గిరిజనుల తరుపున చట్ట సభలో ప్రజలవాణి వినిపించడానికిగాను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. తాను ఏకధాటిగా 30 సంవత్సరాలు సర్పంచుగా, ఎస్.కె.యూనివర్సిటీ సెనేట్ మెంబర్‌గా, ఆర్టీసీ సంస్థ బోర్డు డైరెక్టర్‌గా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా, అసైన్‌మెంట్ కమిటీ సభ్యుడిగా, సంత్ సేవాలాల్ మహరాజ్ చారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షుడిగా సేవలందించడం జరిగిందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన గిరిజనుల అభ్యున్నతికి మరింత కృషి చేసే అవకాశం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు తులిచే నాయక్, షేబియా నాయక్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో టీడీడీ మద్దతుదారుల హవా..!



ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన యాజమాన్య కమిటీ ఛైర్మెన్ బి.గోపాల్ తదితరులు



నింబగల్లు జెడ్పీ సెంట్రల్ హైస్కూల్ ఛైర్మెన్ ఇ.రామాంజినేయులు తదితరులు

**ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల వ్యాప్తంగా గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల హవా కొనసాగింది. ఉరవకొండ మండలంలో 66 పాఠశాలలు ఉండగా అందులో 41 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 17 ఉన్నత పాఠశాలలు ఉండగా 63 పాఠశాలల్లో ఆమిద్యాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎన్నిక మాత్రం జరుగగా జెడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ)లో ఎన్నికలు వివిధ కారణాలతో వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ ఛైర్మెన్‌గా బి.గోపాల్, జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఛైర్మెన్‌గా తలారి మల్లికార్జున, కేజీబీవీ ఛైర్మెన్‌గా ఎస్.మమజిగిని, ఏపీ గిరిజన బాలికల ఇంగ్లీష్ మీడియం గురుకుల పాఠశాల ఛైర్మెన్‌గా ఆర్.ధాక్యానాయక్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ప్రాథమిక పాఠశాల ఛైర్మెన్‌గా కె.పుష్పావతి, వైస్ ఛైర్మెన్‌గా మండ్ల చంద్రశేఖర్, జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఛైర్మెన్‌గా జె.ముంతాజ్‌బేగం, ఎంపీపీఎస్ (సెంట్రల్) ఛైర్మెన్‌గా వి.శివరుద్ర, ఎంపీపీఎస్ (4వ వార్డు) ఛైర్మెన్‌గా యం.వరలక్ష్మి, ఎంపీపీఎస్ (10వ వార్డు) ఛైర్మెన్‌గా యం.షబానా, ఎంపీపీఎస్ (ఆదీఆంధ్ర) ఛైర్మెన్‌గా యం.చౌడేశ్వరి, ఎంపీపీఎస్ (11వ వార్డు) ఛైర్మెన్‌గా జి.ఎర్రిస్వామి, ఎంపీపీఎస్ (ఇందిరానగర్) ఛైర్మెన్‌గా ఎన్.సువర్ణ, ఎంపీపీ (సీవీవీ నగర్ 8వ వార్డు) ఛైర్మెన్‌గా ఎస్.నాగేశ్వరి, ఎంపీపీఎస్ (కోటా వీధి)ఛైర్మెన్‌గా సి.గురులక్ష్మి, ఎంపీపీఎస్ (అంబేద్కర్‌నగర్) ఛైర్మెన్‌గా యం.సువర్ణమ్మ, ఎంపీపీఎస్ (పేట) ఛైర్మెన్‌గా జె.గౌసియా, ఎంపీపీఎస్ (చౌడేశ్వరి కాలనీ) ఛైర్మెన్‌గా పి.ఇందిర, ఎంపీపీఎస్ (14వ వార్డు పడమర) ఛైర్మెన్‌గా జి.హేమంత్‌కుమార్, ఎంపీపీఎస్ (శివరామిరెడ్డి కాలనీ) ఛైర్మెన్‌గా బి.జె.అనీల్, ఎంపీయూపీఎస్ (9వ వార్డు లక్ష్మినరసింహ కాలనీ) ఛైర్మెన్‌గా కె.షేక్షావలి, ఎంపీయుపీఎస్ (యు) పాత మార్కెట్ (ఎంజీ) ఛైర్మెగా యం.షంషాద్ బేగం, ఎంపీయూపీఎస్ (యు) ఎస్ఎల్ఎన్ కాలనీ ఛైర్మెన్‌గా య ం.షబానా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని ఆమిద్యాల ఎంపీపీఎస్ ఛైర్మేర్‌గా గంధం ఆంజినేయులు, రాయంపల్లి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా బి.రాములమ్మ, నెరమెట్ల ఎంపీఎస్ ఛైర్మెన్‌గా కె.గెలుపురెడ్డి, నింబగల్లు ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా కె.ఓబుళపతి, ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ ఛైర్మెన్‌గా యం.సురేష్‌బాబు, లత్తవరం తండా ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా ఆర్.అంజనేయులు నాయక్, షేక్షానుపల్లి ఎంపీపీఎస్ (బీసీ కాలనీ) ఛైర్మెన్‌గా జి.వెంకటేశులు, షేక్షానుపల్లి తండా ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా ఆర్.కేశమ్మ, రాచర్ల తండా ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా యం.రమేష్‌నాయక్, కోనాపురం ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా కె.సతీష్, ఇంద్రావతి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా బి.ఓబుళమ్మ, పెద్దముష్టూరు ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా సి.లక్ష్మన్న, మూలగిరిపల్లి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా యం.ఓబులేసు, మోపిడి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా కె.రమేష్, మోపిడి బీసీ కాలనీ ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా బి.శ్రీరాములు, రాకెట్ల ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా ఎన్.నాగరాజు, రాకెట్ల తండా ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా ఎస్.రామునాయక్, రాకెట్ల ఎంపీపీఎస్ (ఎస్సీ కాలనీ) ఛైర్మెన్‌గా యం.మనోహర్, పెద్ద కౌకుంట్ల ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా నాగలక్ష్మి, చిన్న కౌకుంట్ల ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా వి.ధనలక్ష్మి, రాచేపల్లి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా పి.జ్యోతి, వై.రాంపురం ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా బి.చంద్రకళ, వై.రాంపురం (బీసీ కాలనీ) ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా యం.గోపాల్, వెలిగొండ ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా డి.లింగరాజు ఎన్నికయ్యారు. బూదగవి ఎంపీపీఎస్ ఛైర్మెన్‌గా బి.గాదిలింగ, రేణుమాకులపల్లి ఎంపీయూపీఎస్ ఛైర్మెన్‌గా బి.పురుషోత్తం, ఎంపీపీఎస్ లత్తవరం ఛైర్మెన్‌గా బి.నాగరాజు, షేక్షానుపల్లి ఎంపీయూపీఎస్ ఛైర్మెన్‌గా బి.నాగరాజు, చిన్నముష్టూరు ఎంపీయూపీఎస్ ఛైర్మెన్‌గా బి.శ్రీరాములు, మైలారంపల్లి ఎంపీయూపీఎస్ ఛైర్మెన్‌గా యం.రత్నకుమారి, నింబగల్లు జెడ్పీహెచ్ఎస్ ఛైర్మెన్‌గా ఇ.రామాంజినేయులు, రాకెట్ల జెడ్పీహెచ్ఎస్ ఛైర్మెన్‌గా ఎన్.రామప్ప, వై.రాంపురం జెడ్పీహెచ్ఎస్ ఛైర్మెన్‌గా ఎల్.ఎర్రిస్వామి, బూదగవి జెడ్పీహెచ్ఎస్ ఛైర్మెన్‌గా బి.జయరాములు, వెలిగొండ జెడ్పీహెచ్ఎస్ ఛైర్మెన్‌గా యం.నారాయణస్వామి ఎన్నికయ్యారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీన శుక్రవారం (నేడు) ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, జిల్లా ప్రదేశిక సభ్యులు, సర ్పంచులు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు, గౌరవ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ప్రజా ప్రతినిధులందరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

# తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

-షాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ మండల తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.మహబూబ్‌బాషాను కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి షాలువాకప్పి పూల మాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీగా తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, అబ్బాస్, పామిడి సుహేబ్‌ఖాన్, దేవరకొండ రవి, కె.రాజన్నదొర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా నాగుల చవితి



గవిమఠం ఆవరణంలో నాగుల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ మండల వ్యాప్తంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం శ్రావణ మాసం నాగుల చవితి పండుగ గురువారం ఘనంగా జరిగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ ఆలయాల్లోని నాగుల పుట్టలు, విగ్రహాలకు పాలుపోసి ప్రజలు భక్తిప్రవర్తులను చాటుకున్నారు. నాగేంద్రుడు శివుడికి హారమై, కేశవుడికి తల్పమై పురాణాల్లో విశిష్టమైన స్థానం పొంది భక్తుల పూజలందుకొంటున్న విషయం తెలిసింది. ఏడాదికి ఒకసారి నాగపూజచేసి పుట్టల్లో పాలుపోయడం కంకణాలు కట్టుకోవడం సాంప్రదాయంగా కొనసాగుతోంది. చవితి మొదలు నెలరోజులపాటు మంచి రోజుల్లో నాగపూజలు కొనసాగడం పరిపాటి. స్థానిక మండల పరిషత్ కార్యాయం వద్ద గల నాగుల కట్టతోపాటు, గవిమఠం ఆవరణం, భక్త మార్కేండేయస్వామి ఆలయం, పార్కు ఆంజనేయస్వామి ఆలయం, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ఆవరణం తదితర ప్రాంతాలు నాగులకు పాలు పోయడానికి వచ్చే భక్తులతో కిటకిటలాడింది.

# వైఎస్సార్‌సీపీకు మైనార్టీ నాయకుల రాజీనామా



పార్టీకు రాజీనామా చేసిన వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఉరవకొండ పట్టణానికి చెందిన పలువురు ముస్లీం మైనార్టీ నాయకులు గురువారం రాజీనామా చేశారు. మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు పామిడి జాకీర్, ప్రస్తుతం బీబీ జైనబ్బీ దర్గా కమిటీ చైర్మెన్‌గా ఉన్న హోతూరు బాషాతోపాటు నాయకులు జి.ఎం.ఎస్.షాకీర్, జండా జిలాన్, హోతూరు సద్దాం, గంగవరం శర్మస్‌వలి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించి రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ఎం.వి.రమణ భౌతికకాయానికి నివాళులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త



నేత ఎం.వి.రమణ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత ఎం.వి.రమణ భౌతిక కాయానికి సీపీఐ, మాజీ సీపీఐ నాయకులు గురు వారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రం అనంతపురం లోని పార్టీ కార్యాలయం వద్ద ప్రజల సందర్శ నార్థం ఎం.వి.రమణ భౌతికకాయాన్ని ఉంచగా ఉరవకొండకు చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శివన్న, కాసుల రామాంజినేయులు, గెన్నే మల్లేసి, మాజీ నాయకులు పి.నిరంజన్‌గౌడ్, పి.లెనిన్‌బాబు తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం చేసి తాడిత పీడిత ప్రజలు, రైతాంగం పక్షాణ వారి సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలకు నేతృత్వం వహించారన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గా వ్యవహరించి ఉద్యమనికి నాయకత్వం వహించారన్నారు. ఎం.వి.రమణ తన మరణానంతరం కూడా శరీరాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించడం స్పూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్పూర్తిదాయకమని కొనియాడారు.

# ప్రశాంతంగా యస్‌యంసి చైర్మెన్ ఎన్నికలు



భైరసముద్రంలో ఎన్నికైన చైర్మెన్

బ్రహ్మసముద్రం అగస్ట్ 08 ప్రభాతవార్త,

మండంలోని 50 పాఠశాలలకు గురువారం పాఠశాల చైర్మెన్,వైస్ చైర్మెన్ కమిటీల ఎన్నికలకు వెలువడ్డ నోటిఫికేషన్‌కు పాఠశాల ప్రదానోపాధ్యాయులు విధ్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో యస్‌యంసి చైర్మెన్ ఎన్నికలు నిర్వహించగా మండల వ్యాప్తంగావున్న 50 పాఠశాలలకుగాను 40 పాఠశాలల్లో చెర్మెన్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగగా మిగిలిన 10 పాఠశాలల్లో ఎన్నిలకు వాయిదా పడ్డాయని యంఈఓ ఒబుళపతి తెలిపారు.నూతనంగా ఎన్నుకోన్న వారితో ప్రదానోపాధ్యాయులు ప్రమాణస్వీకారం చేయించారు.

# సజావుగా పాఠశాల కమిటీ ఎన్నికలు

ఆదర్శ పాఠశాల కెజిబివితోపాటు ఉన్నత పాఠశాలల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నిక



ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా ఎన్నికైన వారు



ఆదర్శ పాఠశాల ఇరిగేపల్లిలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దృశ్యం

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని ఆదర్శ పాఠశాలతో పాటు కెజిబివి, ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో స్కూల్ కమిటీ మెంబర్లు, అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా, ప్రశాంతంగా జరిగినట్లు ఎస్ఐ వీరేష్, ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఈ పాఠశాల కమిటీ ఎంపిక చేయడంలో జడ్పిటిసి ఉమేష్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. కెజిబివి పాఠశాల అధ్యక్షులుగా హనుమనపల్లి భూతరాజును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అగళి ఉన్నత పాఠశాలలో అధ్యక్షురాలిగా రాజమ్మ, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనరసప్పను ఎంపిక చేశారు. ఇనగలూరు ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్‌గా యోగేష్, ఉపాధ్యక్షురాలిగా ఉమా, ఆదర్శ పాఠశాలలో చైర్మన్‌గా ఆశా, ఉపాధ్యక్షురాలిగా సరస్వతిని ఎంపిక చేసుకున్నారు. ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా పుట్టతాయమ్మ, ఉపాధ్యక్షురాలిగా అన్నపూర్ణను ఎ ంపిక చేసుకున్నారు. ఆర్‌జి.హళ్లి ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా శివకుమార్, ఉపాధ్యక్షురాలిగా నళినమ్మను ఎంపిక చేసుకున్నారు. మధూడి ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా ఉద్దేష్, ఉపాధ్యక్షురాలిగా లలితమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా భాగ్యమ్మ, ఉపాధ్యక్షులుగా దేవరాజును ఎంపిక చేసుకున్నారు. అగళి మండలంలో గురువారం రోజు జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. ఈ పాఠశాల కమిటీలో కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉర్దూ హైస్కూల్ కమిటీ చైర్మన్ గా అయిషా



కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, ప్రభాతవార్త, ఆగస్టు 08

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ఆధ్వర్యంలో ఉర్దూ హై స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఎస్. అయిషా, వైస్ చైర్మన్ గా షాహిదాలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కమిటీ మెంబర్లుగా 22 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికల అబ్జర్వర్ గా ఫైరోజ అహ్మద్ ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగేందుకు పర్యవేక్షించారు. అలాగే చైర్మన ,వైస్ చైర్మన్, సభ్యులను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నబీరసూల్, మసివుల్లా, ఆరీఫ్ అలి, యాకూబ్, ప్రతిభా, భారతి, ఫర్హానా పర్వీన్, రూబియా, షాహీద్, అల్లాబకష్, సుగుణమ్మ, రవీంద్రనాయక్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యత్వం నమోదు ప్రక్రియను జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షుడు గోవిందప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో ఆరోగ్య శాఖ ఉద్యోగులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, సర్వేయర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శిలు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే మార్గాలను చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిబిడబ్ల్యు ఎ స్డీపే సత్యసాయి జిల్లా అధ్యక్షులు డి.శివరాజ్, తాలూకా అధ్యక్షుడు భూతేగౌడ్, కార్యదర్శి రాం ప్రసాద , మడకశిర తాలూకా ఉపాధ్యక్షులు త్యాగరాజు స్వామి, ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది పంచాయితీ కార్యదర్శిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా విద్యా కమిటీలు ఎంపిక

తాడిమర్రి, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఆయా పాఠశాలల్లో నూతన విద్యా కమిటీలను ఎంపిక చేసినట్లు ఎంఈఓ కృష్ణమోహన్, వెంకటేషులు తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ హై స్కూలులో జరిగిన సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మన్‌గా కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ కన్నప్ప, అలాగే ఎంపియుపిఎస్ పాఠశాలలో మహేశ్వరి, వైస్ చైర్మన్‌గా జయరామాంజి, కెజిబివి పాఠశాల చైర్మన్‌గా ఎం.దేవి, వైస్ ప్రెసిడెంట్‌గా బి.శ్రీనివాసులు, ఎంపియుపిఎస్ మద్దెల చెరువు పాఠశాలకు కె.సురేష్, బి.పార్వతిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అలాగే శివంపల్లి పాఠశాలకు జి.భారతి, నారాయణస్వామిలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, మురళీగౌడ్, ఈడిగ మురళీ, పక్కీరా రెడ్డి, గణేష్, రేణుక, ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



ఎంపికైన నూతన పాఠశాల విద్యా కమిటీ

# ప్రశాంతంగా స్కూల్ చైర్మన్ ఎన్నికలు



కమిటీ ఎన్నికైన పత్రాన్ని అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

బెలుగుప్ప, ఆగస్టు 8 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో 48 పాఠశాలల్లో 45 పాఠశాలలకు చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాధికారి మల్లారెడ్డి పేర్కొన్నారు. నక్కలపల్లి గ్రామంలో పోటీ ఏర్పడినప్పుడు ఆ గ్రామానికి చెందిన కమ్మర అనిల్ ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా బెలుగుప్ప తగ్గపర్తి, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ శివ, ఎంపిడిఓ సుబ్బరాజు, విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నిక జరిగింది. బెలుగుప్ప జిల్లాఉన్నత పాఠశాలలో బి.రుద్రయ్య చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా వై.లక్ష్మీనరసింహ ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. అందులో స్కూలులో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని పోలీసు బందోబస్తు కూడా నిర్వహించారని తెలిపారు. తదనంతరం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త



ఎరువులను దిగుమతి చేసుకొంటున్న దృశ్యం

మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ గురువారం తెలిపారు. డీఏపీ, యూరియా ఎరువులను మార్క్‌ఫెడ్ సమన్వయంతో దిగుమతి చేసుకోవడం జరిగిందని అవసరమైన రైతులు ఎరువుల కోసం ఆర్ఎస్‌కేలకు వెళ్లి అక్కడి సిబ్బందితో సంద్రించాలన్నారు. అంతకు ముందు ఏవో జి.శుభకర్ మండల పరిధిలోని చిన్నముష్టూరు, రేణుమాలకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో ఖరీఫ్ పంట కాలంలో సాగులోవున్న కంది పంటను పరిశీలించి రైతులకు యాజమాన్య పద్దతులపై తగిన సూచనలు చేశారు.

# పిల్లల సర్వతోముఖాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఆసరా కావాలి

- పత్రికాగోష్టిలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ మెంబర్ సెక్రటరీ న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమనె

బళ్లారి, ఆగస్టు08, ప్రభాతవార్త



న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమనె

పిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాంశాల ఆహారం అందించడంతో పాటు క్రియాశీల కార్యకలాపాలకు ప్రాధాన్యమివ్వడంతో వారి సర్వతోముఖాభివృద్ధికి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు ఆసరా కావాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ మెంబర్ సెక్రటరీ, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజేష్‌ఎన్.హోసమనె అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల స్థితిగతులపై మాట్లాడారు. హైకోర్టు ఆదేశం మేరకు కర్నాటక హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, అపౌష్టికత నివారణ రాష్ట్ర సలహా సమితి అధ్యక్షుడు అయిన వేణుగోపాల్‌గౌడ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమితి ఏర్పాటు చేయడం జరిగింది, సమితి మూలకంగా ఆయా జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, స్థితిగతుల గురించి, లోపదోషాల విషయమై జిల్లా న్యాయసేవల ప్రాధికారంతో చర్చించి అంగన్‌వాడీలకు భేటీ చేసి అక్కడి స్థితిగతులపై సమాచారం పంపాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అని ్న తాలూకాల అంగన్‌వాడీ కేంద్రాలకు సమకూర్చిన మౌలిక సౌలభ్యాలు వాటి స్థితిగతుల గురించి తమ లీగల్‌సెల్ అథారిటీ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలన జరుపుతుందన్నారు. బళ్లారి జిల్లాలో 1358, విజయనగర జిల్లాలో 1590 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నట్లు, ఉమ్మడి జిల్లాలతో జిల్లా న్యాయసేవల ప్రాధికారంచే సలహాసమితి అధ్యక్షుడి సూచన మేరకు ఇప్పటికే ప్రతి తాలూకాకు సంబంధించి కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించినట్లు చెప్పారు. అంగన్‌వాడీల్లో మౌలిక సౌకర్యాలను పరిశీలించగా, కొన్ని న్యూనతలు కనిపించిచగా, వాటిని చక్కదిద్దాలని సంబంధిత స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులకు సూచించినట్లు చెప్పారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వచ్ఛత పట్ల దృష్టి సారించాలని అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్పర్‌లకు సంబంధితశాఖ అధికారులకు మార్గదర్శకం చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్కూళ్ల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు చక్కగా పని చేస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేసిన ఆయన అంగన్‌వాడీ కేంద్రాల కట్టడాలు నగర, పట్టణ ప్రాంతాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగ్గా ఉండడం సంతోషదాయకమని చెప్పారు. పట్టణాల్లోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ప్రయివేట్ ఇళ్లల్లో, అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడం వల్ల సరైన గాలి, వెలుతురు పిల్లలకు లేనట్లు తాము గమనించినట్లు, తక్షణమే వాటిని ఖాళీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచన చేశామన్నారు. పిల్లల హాజరు పట్టిక సక్రమంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించినట్లు తెలిపిన ఆయన అటెండెన్స్ పుస్తకంలో పిల్లల సంఖ్య అధికంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తక్కువ సంఖ్యలో కనిపిస్తున్నారని, దీనికి కారణం ఏమిటని ప్రశ్నిస్తే ఇతరత్రా కారణాలను చెబుతున్నారన్నారు. దీనిని కూడా చక్కదిద్దాల్సిన అవసర ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో అపౌష్టికత కారణంగా పిల్లలు అనారోగ్యంబారిన పడిన పిల్లలు కనిపించలేదని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం అందజేస్తున్న ఆహారం పౌష్టికతతో కూడుకున్నదని, నిరుపేదల పిల్లలే ఎక్కువగా అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తుండడంతో వారి ఆరోగ్యంపట్ల, విద్యాభ్యాసం పట్ల ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రద్ధ చూపాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి మరిన్ని సౌలభ్యాలు కల్పించేలా తాము సమితికి సూచన చేస్తామని చెప్పారు. ఈ సందర్భంలో లీగల్ సెల్ అథారిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసుల్లో నిందితుల పట్టివేత

- రూ.92 వేల బ్యాటరీల స్వాధీనం....

బళ్లారి, ఆగస్టు08, ప్రభాతవార్త

నగరంలోని గాంధీనగర్ స్టేషన్ పోలీసులు కార్యాచరణ జరిపి బ్యాటరీలు, ఇన్వెర్టర్, యూపీఎస్‌లు చోరీ చేసే ముఠాను అరెస్టు చేసి నిందితుల నుంచి సుమారు రూ.92 వేల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మే 5వ తేదీన రాత్రి 10 నుంచి మే ఉదయం 6 గంటల సమయంలో తాళూరు రోడ్డులోని న్యాయమూర్తులు నివసించే వసతిగృహాల్లో ఏర్పాటు చేసిన రెండు ఇన్వెర్టర్‌లలోని నాలుగు బ్యాటరీలను చోరీ చేయడంపై కోర్టు శిరెస్తాదార్ జయన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రంగంలోకి దిగి రవి(38), ఈశ్వర్(27), హనుమంతు(38) అనే వ్యక్తుల్ని అరెస్టు చేసి వారి నుంచి దొంగలించిన ఇన్వెర్టర్‌లను, బ్యాటరీలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది కార్యాచరణను ఆమె ప్రసంశించారు.

# కార్పొరేట్లను తరిమికొట్టండి.. బండా కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున



డి.హీరేహాళ్, ఆగస్టు 08 ప్రభాతవార్త:

దేశాన్ని దోచేస్తున్న కార్పొరేట్ కంపెనీలు మరియు దేశ సంపదను లూటీ చేస్తున్న బడా కార్పొరేట్ కంపెనీలు దేశం విడిచి వెళ్లిపోవాలని, 1942ఆగస్టు 9న ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశం డివిచి వెళ్లిపోవాలంటే క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, ఆ స్పూర్తితో రైతుల హక్కులను కాలరాస్తున్న కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను లూటి చేస్తున్న బడి కార్పొరేట్ కంపెనీలు దేశం విడిచి వెళ్లిపోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ కార్పొరేట్ క్విట్ ఇండియా నినాదంతో దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు సంయక్త కిషన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల సమైఖ్య పిలుపునిచ్చిందని, మోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్క్‌రించే విధానాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో విత్తన వ్యాపారం అంతా మెనూ శాంతో కార్గిల్ లాంటి బహుళ జాతి కంపెనీ చేతిలో ఉందని, రైతులను రక్షించే విత్తన చట్టం లేదని, పంటల బీమా పథకాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టారని, వసూలు చేసిన ప్రీమియంలో 80%లాభాలు పేరుతో కంపెనీలు దోచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలపై విధించే పన్నును 30నుంచి 20%తగ్గించారని, రైతుల వ్యవసాయ పరికరాలపై 18శాతం జిఎస్టీ సూలు చేస్తున్నారన్నారు. డిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించడం దారుణమన్నారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన జరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# డ్రిప్ స్ప్రింకర్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోండి



వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం

అమరాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని రైతులు డ్రిప్, స్ప్రింకర్ల కోసం రైతు సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని ఏపిఎంఐపి అధికారి జివన్ నరసింహప్ప తెలిపారు. అవసరమైన రైతులకు డ్రిప్పులు, స్ప్రింకర్లను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మండలంలోని బోరుబావులు వున్న రైతులు, నీటి వసతి వున్న రైతులు వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు ఎన్-బి, ఎఫ్ఎంబి స్కెచ్, చెక్కుబంది సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్, బోర్‌వెల్ విద్యుత్ బిల్లు అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు 7995010074, 6303117337కు సంప్రదించాలని ఆయన కోరారు.

# వైభవంగా నాగులచవితి వేడుకలు



నాగదేవతలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం, హలుకూరు, శివరం, హేమావతి, తదితర గ్రామాల్లో నాగులచవితి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసంలో నాగులచవితి, పంచమి సందర్భంగా నాగులపుట్టలకు, నాగదేవతల విగ్రహాలకు విశేషపూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# విధులు నిర్వహిస్తున్న తహశీల్దారు రిలీవ్ అయి వారం

- పోస్టింగ్ ఇచ్చిన తహశీల్దారు బాధ్యతలు చేపట్టలేదే..

- ఇబ్బందులు పడుతున్న రైతులు విద్యార్థులు

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త

అన్ని శాఖల కన్నా రెవెన్యూశాఖ చాలా కీలకమైంది. వారం రోజుల రకితం తహశీల్దారుగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దారును అగళికి నియామక ఉత్తర్వులు జారీ చేసి మూడు రోజులైనా నూతన తహశీల్దారు పదవీ బాధ్యతలుచేపట్టలేదు. విధులు నిర్వహిస్తున్న తహశ్శీల్దారు బదిలీపై వెళ్లారు. వారం రోజులుగా తహశీల్దారు లేకపోవడంతో మరొకరికి ఎఫ్ఎసి ఇవ్వకపోవడంతో విద్యార్థులు క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్ల కోసం తిరగడంతోపాటు రైతులు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వెంటనే తహశీల్దారు పదవీ బాధ్యతలు చేపట్టే విధంగా చర్యలు తీసుకునేలా లేదా డిప్యూటీ తహశ్శీల్దారుకు ఎఫ్ఎసి ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు.

# నేడు మంత్రి సవిత పర్యటన

ప్రభాతవార్త, గోరంట్ల, ఆగస్టు 08

పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని గోరంట్ల మండలంలో శుక్రవారం మంత్రి సవితమ్మ పర్యటిస్తున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. ఉదయం10 గంటలకు గోరంట్ల మండల గౌనివారిపల్లి గ్రామం నందు ప్రభుత్వ చౌధ ధాన్యపు దుకాణం ప్రారంభిస్తారు. 11 గటలకు గోరంట్ల పట్టణ కేంద్రంలో ఆంజినేయస్వామి కాలనీ నందు సీసీ రోడ్డుకు భూమిపూజ, కార్యక్రమం 11.30 నిమిషాలకు గోరంట్ల పట్టణం శివాలయం కాలనీఓ నందు సిసి రోడ్డు నిర్మానానికి భూమిపూజ నిర్వహిస్తారన్నారు. మంత్రి గోరంట్ల మండలానికి వచ్చేస్తున్న సందర్భంగా టిడిపి నాయకులు ప్రజాప్రతినిదులు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు ఘన స్వాగతం నిర్వహిస్తున్నారు.

# తహశీల్దారును సన్మానించిన జనసేన నాయకులు

కంబదూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

కంబదూరు మండల నూతన తహశీల్దార్ బాలకిషన్‌ను జనసేన నాయకులు గురువారం సన్మానించారు. నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ చంద్రమౌళి, నేతి భీమరాయుడు,మచుపల్లి నారాయణస్వామి, గాజుల రాము, వడ్డే శ్రీనివాసులు, జశ్వంత్, ఎం.తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

